# కర్నూలు | నంద్యాల వార్త

9 నవంబర్ , 2024 | శనివారం | పేజీలు 4


## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు.. ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్08, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ_్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకొని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్ప లంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## వైసిపి సోషియల్ మీడియా కన్నా.. పశువులు నయం

**: నంద్యాల పార్లమెంటు సభ్యురాలు శబరి**



**నంద్యాల, నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో ఉన్న వైసిపి సోషియల్ మీడియా వారి అరాచకాలకు అడ్డు అదపులేకుండా ఉందని వారి కంటే పశువులు ఎంతో నయమని మహిళల జోలికి వస్తే తాట తీస్తాం అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంఘీబావము తెలుపుతూ నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యుటి ఫ్లోర్ లీడరు అయిన శబరి అన్నారు.శుక్రవారము నంద్యాల బొమ్మల సత్రములోని యంపి బైరెడ్డి శబరి ఇంట్లో విలేకర్లతో మాట్లాడుతూ అదికార ం పోయిందన్న అక్కసుతో వైసిపి నాయకులువారి సోషియల్ ద్వారా టిడిపి జనసేన మహిళలపై అసభ్యకరంగా మహిళలను కించపరుస్తూ పోస్టింగ్ పెట్టడము చాలా బాదేస్తుందిన అసలు వీళ్లు మనుషులేనా అన్న సందేహము కలుగుతుందన్నారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూతుళ్లపై కూడా వైసిపి సోషియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్స్ పెట్టడము వారి అరాచక పైజం తెలియజేస్తుని యంపి అన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చాలా కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేసి వైసిపి సోషియల మీడియా వారిని జైల్లో పెడుతున్నారని వారిలో మార్పు రాకుంటే ఇంకా కఠినంగా చర్యలు తీసుకోకతప్పదన్నారు. నంద్యాల జిల్లాలో మహిళల జోలికి వస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని అమె హెచ్చరించారు.

# శ్రీశైలంకు ట్రయల్ రన్ వేసిన.. సి ప్లేయిన్

**: జలశయంలో సేఫ్‌గా ల్యాండ్ అయిన సి ప్లేయిన్**

ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు టూరిజంహబ్‌గా శ్రీశైలంను అబివృద్ధి చేసే క్రమంలో నూతనంగా శుక్రవారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుండి శ్రీశైలంకు యాత్రికులు ప్రయాణం చేసేందుకు సి ప్లేయిన్‌ను నూతనంగా ప్రారంబించడం జరుగుతుంది.ఈక్రమంలోనే విజయవాడ ప్రకాశం బ్యారెజి నుండి శ్రీశైలంకు ఉదయం ట్రయల్ రన్ నిర్వహించడం జరిగింది.విజయవాడ నుండి వచ్చిన సి ప్లేయిన్ శ్రీశైలం పాతళగంగ బోటింగ్ పాయింట్‌లో సేఫ్‌గా ల్యాండు అవ్వడం జరిగింది. ట్రయల్ రన్ అనేది విజయవంతంగా ముగిసింది.





**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్08, ప్రబాతవార్త :**

సి ప్లేయిన్ ల్యాండు కావడంతో నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి రాజకుమారి గణియా,జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా,సిఎం కార్యక్రమాల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, జాయింటు కలేక్టర్ విష్ణు చరణ్,ఏఎసెల్ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా నేడు ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు విజవవాడ ప్రకాశం బ్యారెజ్ నుండి శ్రీశైలంకు సి ప్లేయిన్‌లో రానున్న నేపధ్యంలో జిల్లా ఆదికార యంత్రం గం శ్రీశైలం రోఫ్‌వే ఎంట్రి పాయింట్, పాతళగంగ బోటింగు పాయింట్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు గాను జిల్లా సర్వోన్నతాదికారి రాజకుమారి గణియా అయా శాఖల అధికారులకు తగు సూచనలు చేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేటి రోజు సి ప్లేయిన్‌లో శ్రీశైలంకు బోటింగ్ పాయింటు వద్దకు చేరుకోని అక్కడి నుండి రోడ్డు మార్గంన మల్లన్న దర్శనానికి రానున్న నేపధ్యాంలో గట్టి పోలిస్ భద్రతను కట్టుదిట్టం చేసారు.రోఫ్‌వే బోటింగు పాయింటు వద్ద నుండి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంన కాన్వయ్ కూడా ట్రయల్ రన్ వేయడం జరిగింది.అదే విధంగా ఆలయంలో దర్శనంకు సంబందించిన ఏర్పాట్లపై కూడా దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా భద్రత పరమైన అంశాలకు సంబందించి నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా సియం పర్యటించే ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పటికే శ్రీశైలం అడవులన్నింటిని గ్రేహౌండ్ మరియు స్పెషల్ పార్టి బలగాలు జల్లేడ పట్టడం జరిగింది.కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతూ సంబందిత అధికారులకు దిశా నిర్ధేశం చేయడం జరుగుతుంది.శ్రీశైలంలో సుమారు 523 మంది పోలిస్ అధికారులు,సిబ్బందితో మరియు 10 స్పెషల్ పార్టి బృందాలు,04గ్రేహౌండ్స బృందాలతో భద్రతపరమైన ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది.ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను వివిద సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌కు ఇన్స్‌పేక్టర్ సా ్థయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులను నియమించడం జరుగుతుంది.ఈక్రమంలోనే సియం పర్యటించే ప్రాంతాలలో 34 మంది బి.డి టీంల సహయంతో డిఎఫ్‌యండిలు హెచ్‌ఎఫ్‌యండిలు మరియు ఇతర పూర్తి పరికారాలతో క్షుణంగా తనీఖీలు నిర్వహించడం జరుగుతుంది. పాతళగంగ, శ్రీశైలం డ్యాం పరిసర ప్రాంతాల్లో 04గ్రేహౌండ్స మరియు 10 స్పేషల్ పార్టి బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లేడ పట్టడం జరిగింది.







## నేడు సి ప్లేయిన్‌లో శ్రీశైలం రానున్న.. ఏపి ముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్08, ప్రభాతవార్త**

ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నేడు విజయవాడ ప్రకాశం బ్యారెజ్ నుండి శ్రీశైలంకు సి ప్లేయిన్‌లో శ్రీశైలంకు రానున్నారు. మధ్యాహ్నం 12.40 గంటలకు శ్రీశైలం పాతళగంగ వద్ద పర్యాటకశాఖ ఫ్లోటింగ్ జెట్టి వద్దకు చేరుకుంటారు.12.45కు లోయర్ స్టేషన్ నుంచి తీగమార్గంలో ప్రయాణించి 1.00 గంటకు అప్పర్ స్టేషన్‌కు చేరుకుంటారు.అక్కడి నుండి కాన్వయ్‌లో ఆలయం వద్దకు 1.25 గంటల వరకు శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శించుకుంటారు.దర్శనం అనంతరం కాన్వాయ్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.30కు ఏరియల్ తీగమర్గాం వద్దకు చేరుకుంటారు.2.00 గంటలకు తీగమార్గం వద్ద విలేకర్లల సమావేశంలో మాట్లడనున్నారు.

## గుంతలు పూడ్చండి

**కొత్తపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్తః**

కొత్తపల్లి మండలంలోని బావాపురం గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని శుక్రవారం స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సంగమేశ్వరం నుండి ఆత్మకూరు పట్టణానికి నిత్యం ఇదే రహదారిపై వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారని, గుంతలతో ప్రమాదాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.



## సొసైటీ చైర్మన్ పదవి.. ఎవరికి దక్కేను..!

**- పార్టీ జెండా మోసిన వారికా లేక కనీసం పార్టీ సభ్యత్వం లేనివారికా**









**ఆలూరు రూరల్, నవంబర్8, ప్రభాతవార్త:**

ఆలూరు మండలంలో సొసైటీ చైర్మన్ పదవి విషయంలో టీడీపీ సీనియర్ నాయకులు పార్టీకి దూరమవుతున్నారని ఆలూరులో జోరుగా ప్రచారం సాగుతోంది. రాష్ట్రం విడిపోయిన తరువాత 2014లో ఆలూరు టిక్కెట్ వీరభద్రగౌడ్‌కు కేటాయించగా ఆయన ఆలూరుకు కొత్త పరిచయం అయినా కూడా మేం పార్టీ కోసం ఎంతగానో కష్టపడినా కాని అప్పట్లో వాల్మీకులు నియోజకవర్గంలో ఎక్కువగా ఉండడంతో స్వల్ప మెజార్టీతో వీరభద్రగౌడ్ ఓడిపోవడం జరిగింది. ఆయన కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసినా స్వల్ప తేడాతో ఓడిపోవడంతో చాలా మంది కార్యకర్తలు నిరుత్సాహనికి గురయ్యారు. కాని కార్యకర్తలకు ధైర్యం చెబుతూ గెలుపోట ములు సహజమేనంటూ ఇప్పటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఆయన తమ్ముడు కుమార్ గౌడ్ తెలపడంతో అందరు పార్టీ కోసం కష్టపడి ఆలూరు నియోజకవర్గంలోని కార్యకర్తలను, నాయకు లను ఒకే తాటిపైకి తీసుకురావడంతో పాటు నియోజకవర్గం లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ మరియు తాగునీటికి ఎన్నో విధాలుగా కృషి చేసి ఆలూరు సస్యశ్యామలంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా 2019లో వీరభద్రగౌడ్‌ను కాదని అనుహ్యంగా కోట్ల సుజాతమ్మకు ఆలూరు టిక్కెట్ కేటాయించడంతో ఒక్కసారిగా కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది. వీరభద్రగౌడ్‌ను కాదని ఎక్కడో డోన్ నియోజకవర్గానికి చెందిన మహిళను ఇక్కడికి తీసుకురావడంతో ఒక్కసారిగా గౌడ్ వర్గీయుల్లో ఆందోళన మొదలైంది. 2019 ఎన్నికల్లో గౌడ్ వర్గీయులు కోట్ల సుజాతమ్మకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడంతో ఆమె 40వేలు పైచిలుకు ఓట్లతో ఘోరంగా ఓటమి పాలైంది. ఆమె ఎటువంటి నిరుత్సాహం చెందకుండా కార్యకర్తలకు ధైర్యమిస్తూ ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలను వెనకేసుకొస్తూ ఆమె కా ్యడర్‌ను బలోపేతం చేసుకున్నారు. ఇందులో భాగంగానే కొంత మంది టీడీపీ సీనియర్ నాయకులు ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మేం పార్టీ కోసం పనిచేసేవారేమనని వ్యక్తుల కోసం పనిచేయకపోవడంతో 2019 నుండి 2024 వరకు రాష్ట్ర మంత్రి జయరామ్ ప్రోద్భలంతో ఎన్నో కేసులు, దాడులకు గురయ్యామని, ఎక్కడా కూడా నియోజకవర్గంలో పార్టీ జెండాకాని, బ్యానర్లు కట్టేవారులేరని పార్టీ జెండా మోసి పార్టీ బ్యానర్లు కట్టిన మేం ఈ రోజు మీరు మా పార్టీకి చేయలేదనడం ఎంతో విడ్డూరంగా ఉందని సీనియర్ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. టీడీపీ లీగల్‌సెల్ ఆలూరు తాలుకా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మేం 2019 నుండి 2024 వరకు మేం పార్టీ కోసం జెండా మోసి బ్యానర్లు కట్టి ఎంతో కష్టపడ్డామని అడ్వకేట్ అని చూడకుండా నా పై నిందలువేసి, అవమానాలకు గురిచేశారని అది ఇప్పుడు ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్‌కు గుర్తుకురాదా అనిఅన్నారు. మేం పార్టీకోసం 2024లో కష్టపడకపోతే 97వేల ఓట్లు ఎలా పోలయ్యాయని వీరభద్రగౌడ్ తెలపాలని ఆయన ప్రశ్నించారు. ఆయన తన సొంత సామాజిక వర్గానికే పదవులు కట్టబెడుతుంటే ఇక్కడ చేతులు కట్టుకుని చూస్తుఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేష్ చౌదరి మాట్లాడుతూ వీరభద్రగౌడ్‌కు మతిభ్రమించి వ్యవహరిస్తున్నారని ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ కోసం పనిచేసిన కార్యకర్తలు ఆయనకు గుర్తు ఉన్నారో లేదోనని ఆయన అన్నారు. కనీసం నామినేటెడ్ పదవులు ఇచ్చే సమయంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులను సంప్రదించకుండా ఆయన ఏదో అంగట్లో చాక్లెట్లు, బిస్కెట్లు పంచినట్లు ఎక్కడో ఆయన ఆదోనిలో తన మిల్లులో కూర్చొని తనకు కావాల్సి న వారికి పదవులు కట్టబెడుతుంటే ఊరుకునేదిలేదని ఆయన తెలిపారు. ఇదే విషయం పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి తెలిపానని వెంకటేష్ చౌదరి తెలిపారు. ఇలానే పార్టీ కా ్యడర్‌ను కాదని ఆయన సొంత నిర్ణయాలు తీసుకుంటుంటే చూస్తు ఊరుకోబోమని త్వరలోనే ముఖ ్యమంత్రిని కలుస్తామని ఆయన తెలిపారు.

# మెప్మా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల అభివృద్ధికి కృషి

**: గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తేలేదు**

**: కొత్త ఎస్ఎల్ఎఫ్ గ్రూపులను ఏర్పాటు చేయడమే ఎన్‌డిఏ లక్ష్యం**

**: నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ చలామణి అవుతున్నవారి భరతం పడతా**

**: పొదుపు రుణాలను ఆపుతున్నారనే విమర్శలను తిప్పికొట్టండి**

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు**





**ఆత్మకూరు,నవంబర్08,ప్రభాతవార్త:**

పట్టణ పేదరిక నిర్మూలనపై ఎన్‌డిఏ ప్రభుత్వం దృష్టి సారించి మెప్మా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానన్ని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో పట్టణ పొదుపు మహిళ సంఘాలతో ముఖాముఖి సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా పొదుపు మహిళలు ఉపాధికోసం తయారు చేసిన కుట్టుఅలికలు, పలు వస్తువులను పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలపై నిఘా ఉంచడమే ఎన్‌డిఏ లక్ష్యమని అన్నారు. కొత్తగా ఎస్ఎల్ఎఫ్ గ్రూపులను తయారు చేసి మహిళలకు ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంలో కొందరు మహిళలు అవినీతి అక్రమాలు చేసి ఏమి తెలియన్నట్లు వారి తీరు మారడం లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిలో మహిళలకు అన్ని విదాలుగా సహయ సహకరాలు అందిస్తానన్ని అన్నారు. నన్ను నమ్మి ఓటు వేసిన అక్క చెల్లెమ్మలకు పెద్దన్నగా ఉంటూ అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తానన్ని అన్నారు. అనవసరంగా పొదుపు మహిళలకు బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని వివరించారు. పట్టణంలో అన్ని గ్రూపులకు సమానంగా రుణాలు ఇప్పించి పాత గ్రూపులతో సమానంగా కొత్త గ్రూపులను తయారు చేసే విదంగా మెప్మా ఆద్వర్యంలో ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని చెప్పారు. మహిళల అభివృద్ధి సంక్షేమంఉపాధి అవకాశాల కోసం పట్టణ పేదరిక నర్మూలనలో బాగంగా మరి కొన్ని గ్రూపులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే విదంగా కృషి చేస్తానన్ని పొదుపు మహిళలకు భరోసా కల్పించారు. ఈ కార ్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు యుగందర్‌రెడ్డి, శ్రీశైలం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, టిడిపి నాయకులు రాంమూర్తి, రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కలిముల్లా, తెలుగు యువత విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా, మోమిన్ ఇబ్రహిం కలిలుల్లా, పొదుపు మహిళలు, ఎస్ఎల్ఎఫ్ గ్రామైఖ్య సంఘం లీడర్లు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# తానా సేవలు జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి : ఎంపీ బైరెడ్డి శబరి



**ఆళ్లగడ్డ, నవంబర్ 8, ప్రభాతవార్తః**

ఉత్తర ఆమెరికా తెలుగు సంఘం సేవా కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్‌సభ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండలం గుంప్రమాన్‌దిన్నె గ్రామ మజరా రాజనగరం గ్రామంలో తానా సంఘం అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి హాజరయి మాట్లాడుతూ ఎన్ ఆర్ ఐల సేవలు వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో అవసరం అన్నారు. మారుమూల గ్రామం రాజనగరంలో జన్మించి ఆమెరికా దేశంలో ఉత్తర ఆమెరిగా తెలుగు సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న శృంగవరం నిరంజన్ అభినందనీయం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా తానా సేవా కార్యక్రమాలు విస్తరించాలని అందుకు ఎంపీగా తన సంపూర్ణ సహాయ సహకారం ఉంటుందని హామి ఇచ్చారు. తానా అధ్యక్షులు నిరంజన్ సహకారంతో రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 మంది విద్యార్థినిలకు ఉచితంగా సైకిళ్లు, 50 మంది గ్రామ మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణి చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈకార ్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శిరివెళ్ళ మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ విఆర్వో మోహన్‌రెడ్డి, నంద్యాల టిడిపి నాయకులు నరహరి విశ్వనాథ్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో సోషల్ మీడియా యాక్టివిస్టుపై.. కేసు నమోదు

**వెల్దుర్తి,నవంబర్8, ప్రభాతవార్త :**

సోషల్ మీడియా యాక్టివిస్టుపై వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు అయ్యింది.వివరాలలోకి వెళితే తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్‌కు చెందిన అశోక్‌రెడ్డి అనే వ్యక్తి ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను అగౌరపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని మండలంలోని రామళ్లకోటకు చెందిన తెదేపా నాయకులు శశికళాధర్ అన్నారు.అదేవిధంగా ఆ వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను దుష్ప్రచారం చేస్తున్నాడని ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇతని ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ కేసు నమోదు చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త:** ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తపల్లి ఎస్ఐ కేశవ సూచించారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్‌లైన్ ద్వారా లావాదేవిలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని తెలియని మేసెజ్‌లు క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని లోన్లు ఇస్తామని ఇతరత్రా ఆశ చూపి అన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మేసెజ్‌లకు స్పందించరాదన్నారు. ప్రజలు అల్లర్లకు, గొడవలకు దిగకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏవరైనా అల్లర్లకు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా యువత ఎక్కువగా సెల్ఫోన్ వాడకం వల్ల తప్పుడు త్రోవలో నడుస్తున్నారన్నారు. మండలంలోని వాహనదారులు నియమ నిబంధనలు పాటించి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రజలందరు కలిసి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాటి ద్వారా నేరాలు అరికట్టవచ్చున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శేషారాం సింగ్, వెంకటేశ్వర్లు, హరినాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘం మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



**బనగానపల్లె, నవంబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమీపంలో గల వెలుగు కార్యాలయం నందు యనకండ్ల, జిల్లెల్ల, బనగానపల్లె, బనగానపల్లె ఈద్గానగర్ గ్రామాలకు సంబంధించిన నాలుగు స్వయం సహాయక సంఘాల నుండి 40 మంది డ్వా క్రా సభ్యులకు వివిధ బా ్యంకుల నుండి రూ.35లక్షలు రుణాలు మంజూరు అయ్యాయని ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు సుస్థిరమైన జీవనోపాధిని ఏర్పాటు చేసుకుని ఆదాయ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే బ్యాంకు లోన్స్‌కు డాక్యుమెంటేషన్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. సభ్యులకు తగు సూచనలు చేమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఎస్, సీసీలు, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవతామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన



**హోళగుంద, నవంబర్8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సమతగేరి గ్రామంలో దేవతామూర్తి కోరువంజమ్మఅవ్వ నూతన ఆలయ ప్రారంభోత్సవం అలాగే నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రత్యేక పూజలతో, జలాభిషేకం, ధాన్యాభిషేకం, హోమాలు, యజ్ఞలు, ఆకుపూజ జేహోసల్లి మఠం పీఠాధిపతులు శంభులింగస్వామి చేతుల మీదుగా విగ్రహానికి ప్రాణం అనే శక్తిని ప్రత్యేక పూజల ద్వారా అవహన చేశారు. గ్రామస్థులంతా నైవేద్యాలు, దూపాదిపాది, ఆడపడుచులకు ఒడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో 12న మెగా ఉచిత కంటి వైద్యశిబిరంలో

**కొలిమిగుండ్ల, నవంబర్8, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో లలిత సుందరేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 12వ తేది మంగళవారం మెగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు క్యాంప్ నిర్వాహకుడు, కొలిమిగుండ్ల మండల టీడీపీ నాయకుడు ఉలువల నరసింహుడు శుక్రవారం తెలిపారు. ఈ శిబిరం నందు అన్ని వయస్సుల వారికి మరియు అప్పుడే పుట్టిన శిశువు నుండి వృద్దుల వరకు అన్ని రకాల కంటి వ్యాధులకు, చిన్న పిల్లలో పుట్టుకతో వచ్చు కంటి శుక్లం, మెల్లకన్ను, పెద్దవారిలో వచ్చు కంటి శుక్లం, కంటి పై పొర, గ్లకోమా మరియు కంటి రెటీనాకు సంబంధించిన అన్ని వ్యాధులకు వైద్యం చేయబడును. వివరాలకు క్యాంప్ ఇన్‌చార్జ్ కె.తిప్పేస్వామి 7799484948, 6302830308 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## శ్రీ భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**– హోళగుంద మండల మాదాసి, మాదారి కురువ సంఘం**



**హోళగుంద, నవంబర్8, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని హోళగుంద మండల మాదాసి, మాదారి కురువ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు తాలుకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాటా మల్లయ్య, కనకశ్రీ యూత్ నాయకులు ఎస్.కె.గిరి, హోళగుంద మండల మాదాసి కురువ సంఘం అధ్యక్షులు పంపాపతిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కురువల ఆరాధ్యదైవమైన భక్త కనకదాసు జయంతిని 18/11/2024 రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి భక్త కనకదాసు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యక్రమంగా కర్నూలు జిల్లాలో నిర్వహించాలని అలాగే అన్ని ప్రభుత్వ సంస్థల్లో కనకదాసు జయంతిని ఒక పండులాగ జరపాలని, జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. భక్తకనకదాసు మ్యూజియం, భవనం, విద్యా సంస్థలను కర్నూలు జిల్లాలో అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కోగిల తోట శేషప్ప, బసవ, వీరభద్రప్ప, మాదాసి, మాదారి కురువ సంఘం సహాయ కార్యదర్శి గాదె లింగప్ప, ఉపాధ్యక్షులు రవి, సంఘం సలహాదారుడు రామాంజనేయులు, ఆవుల చంద్రశేఖర్, మైలారీ, జాతీయ సంగోలి రాయన సంఘం ఆలూరు తాలుకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్, కమిటీ మెంబర్లు గోపాల్, సిద్దప్ప, ఆలూరు తాలుకా నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆదోనిలీగల్, నవంబర్08, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలో విద్యుత్ మెయింటినెన్స్ పనులు చేస్తుండడం వల్ల రెండో శనివారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏడీఈ పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పట్టణంలోని అన్ని వీధుల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి, వినియోగదారులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు మోగనున్న నగారా..

**– సాగునీటి సంఘాల్లో ఎన్నికల సమరం..**
**– జిల్లాలో మొదలైన సాగునీటి సంఘాల ఎన్నికల హడావిడి..**
**– దశాబ్దకాలం తరువాత ఎన్నికలు..**
**– కూటమి నిర్ణయంతో రైతులు హర్షం..**
**– సిద్ధమవుతున్న ఓటర్ల జాబితా..**
**– నవంబరు 13న ఓటర్ల తుది జాబితా..**
**– 20న ఎన్నికల నోటిఫికేషన్ జారీ..**
**– 21 నుంచి మూడు రోజుల పాటు సాగునీటి ఎన్నికలు..**

**కోసిగి, నవంబరు 8, ప్రభాతవార్త :** "జిల్లాలో సాగునీటి సంఘాల ఎని ్నకలకు నగారా మోగనుంది..దశాబ్దకాలం తరువాత జరుగుతున్న ఈ సాగునీటి ఎన్నికలకు సంబందించికూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..దీంతో సాగునీటి సంఘాల ఎని ్నకలకు హడావిడి మొదలైంది..ఈ మేరకు ఈ నెల 10వ తేది లోపు సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా మండల రెవెన్యూ అధికారులను రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది.. ఈ నెల 13న తుది జాబితాను విడుదల చేసి 20వ తేదీన సాగునీటి సంఘాలకు ఎని ్నకల నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.. 21వ తేది నుంచి జిల్లాలో మూడు రోజుల పాటు 221 సాగునీటి సంఘాలకు ఎని ్నకలు జరగనున్నాయి ఈఎన్నికల్లో ఒక చైర్మన్, ఒక వైస్ చైర్మన్, ఆరుగురు ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులను ఎన్నుకుంటారు"..

సాగునీటి కాలువలు రైతుల సమక్షంలోనే అభివృద్ధి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద(10 సంవత్సరాలు) తరువాత సాగునీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది..తొలిత సాగునీటి సంఘాల ఎన్నికలను అక్టోబరు 15వ తేది నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.. అయితే రాష్ట్రంలో తుఫాన్ల కారణంగా భారీ వర్షాలు పడటంతో ఈ ఎన్నికలు వాయిదా పడ్డాయి..కాగా నీటిపారుదల అధికారులు పాత ఓటర్ల జాబితాను మండల రెవెన్యూ అధికారులకు అందజేసారు.. అందులో మార్పులు, చేర్పులుచేసి నూతన జాబితాను రూపొందించి ఈ నెల 10లోపు అన్ని సిద్ధం చేయాలని సూచించారు..దీంతో జిల్లాలో ప్రస్తుతం సాగునీటిసంఘాలకు ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది..ఇది దాదాపు పూర్తి అవుతోంది.. ఈ నెల 13న తుది జాబితాను విడుదల చేస్తారు..

2015లో చివరిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి సంఘాలకు ఎని ్నకలు నిర్వహించారు.. ఆ తరువాత 2020లో వైసీపీ ప్రభుత్వం ఈ సాగునీటి వ్యవస్థను రద్దు చేసింది.. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం ఎని ్నకలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది..

**మూడు దశల్లో ఎన్నికలు:** సాగునీటి సంఘాల ఎని ్నకలు మూడు దశల్లో జరుగుతాయి..

మొదటి దశలో నీటి సంఘాలకు ఎని ్నకలు నిర్వహిస్తారు.. ఈ ఎని ్నకలు ద్వారా ఆరుగురు డైరెక్టర్లను ఎను ్నకుంటారు.. ఈ ఆరుగురుడైరెక్టర్ల నుంచి ఓ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు..

రెండో దశలో: రెండో విడతలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటారు..

**మూడో దశలో:** మూడో విడతలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కలిసి జిల్లా ప్రాజెక్టు కమిటీ(పీసీ) చైర్మన్‌ను, ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లను ఎన్నుకుంటారు.. ఈ కమిటీల పర్యవేక్షణలో డ్రైనేజీ వ్యవస్థ, పూడికతీత, తట్టమట్టి తొలగింపు, పంట కాల్వల ఆధునీకరణ వంటి పనులు చేపడతారు..ఇలాంటి కీలకమైన సాగునీటి సంఘాలకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తూ ఉండడంతో రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.. సుదీర్ఘ కాలంతరువాత జిల్లాలో సాగునీటి సంఘాల ఎని ్నకల హడావిడి మొదలైంది.. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎని ్నకలఊసే ఎత్తలేదు..కూటమి ప్రభుత్వం ప్రస్తుతం నీటి వినియోగదారుల సంఘాలు, పంపిణీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలకుషెడ్యూల్ ప్రకటించడంతో సందడిగా మారింది..నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటైతే సాగునీరు దుర్వినియోగాన్ని అరికట్టే వీలుఉంటుంది.. మరోవైపు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎని ్నకల తరువాత రాష్ట్రస్థాయి అపెక్సు కమిటికి ప్రాధాన్యత సంతరించుకోనుంది.. రైతులకుఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు తొలగించి చివరి భూములకు నీరందించేలా పర్యవేక్షణ చేసేందుకు కాలువల వారీగా సాగునీటిసంఘాలకు శ్రీకారం చుట్టారు.. పంట కాలువలు, మురుగు కాలువల మరమ్మత్తులు, రైతుల సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లి సమస్యలను పరిష్కారించాలనే లక్ష్యంతో 1999లో సాగునీటి సంఘాల ఎని ్నకలను ఏర్పాటు చేసారు.. రాష్ట్ర విభజన తరువాత2015లో ఆ సంఘాలను టీడీపీ ప్రభుత్వం పునరుద్ధించింది..అయితే రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత 2019 సెప్టెంబరులోసాగునీటి వినియోగదారుల సంఘాలను రద్దు చేసింది..దీంతో ఆ బాధ్యతలను జలవనరుల శాఖ అధికారులే నిర్వహించాల్సి వచ్చింది..సాగునీటి సంఘాలను విస్మరించి పంటకాలువలను వైకాపా ప్రభుత్వం నాశనం చేసింది.. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సాగు నీటి సంఘాలకు ఎని ్నకలు నిర్వహించాలని నిర్ణయించింది.. ఈ మేరకు ఈ ఎని ్నకల కోసం ఉత్తర్వులు జారీ చేసింది.. భారీ, చిన్ననీటి పారుదల శాఖలకు సంబందించిన ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎని ్నకలు నిర్వహిస్తారు..ఎని ్నకల నిర్వహణ నేపథ్యంలో ఓటర్లజాబితాను రెడీ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది..ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు ఓటర్ల జాబితా రూపకల్పన,సవరణపై దృష్టి సారించారు.. మరోవైపు నవంబరులోగా ఎని ్నకలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది..సాగునీటి సంఘాలఎని ్నకల నిర్వహణ కోసం ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ భేటిలో ఆమోదం కూడా తెలిపారు..అందులో భాగంగా తొమ్మిదేళ్ల తరువాత ఎని ్నకల నిర్వహణ కోసం ఉత్తర్వులు ఇచ్చారు.. ప్రాదేశిక నియోజకవర్గాలు, సాగునీటి వినియోగదారుల కమిటీల పరిధిలో ఈ ఎని ్నకలు జరగనున్నాయి.. దీంతో జిల్లాలో హడావిడి మొదలైందని చెప్పవచ్చు..ఈ సాగునీటి ఎని ్నకల ద్వారానైనా రైతులకు సరైన పంటలకు సకాలంలో సాగునీరు అందుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## ఆర్‌జీ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం..

**– ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన**
**– ప్రజలకు అందుబాటులోకి వైద్యసేవలు తీసుకురావడమే ఆర్‌జీ ల్యాబ్ లక్ష్యం**
**– ఆర్‌జీ ల్యాబ్ అధినేత జి.కాశీంస్వామి**



**ఆదోనిలీగల్, నవంబర్08, ప్రభాతవార్త;** ఆర్‌జీ ల్యాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఆర్‌జీ ల్యాబ్ అధినేత జి.కాశీంస్వామి తెలిపారు. ఈ నెల 7, 8వ తేదీల్లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆదోని ప్రజలే గాకుండా ఆదోని పరిసర ప్రాంతా నుంచి చాలామంది ప్రజలు వచ్చి సీబీపీ, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ ఇతరత్రా పరీక్షలు ఉచితంగా పొందారన్నారు. ప్రముఖ వైద్యులు డా.వీరేంద్రకుమార్ సూచన మేరకు చికిత్సలు తీసుకున్నారన్నారు. వైద్యశిబిరానికి ఇంతటి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. ఇక యదావిధిగా రేపటి నుంచి ఆర్‌జీ ల్యాబ్‌లో తెల్ల రేషన్‌కార్డుదారులకు, కరోనా టైంలో ప్రజలకు సేవ చేసిన మెడికల్ సిబ్బందికి, విలేకరులకు, పోలీసు వారికి, దేశం కోసం పోరాడే మిలటరీ వారికి, అందరికీ రక్త పరీక్షల్లో 50 శాతం డిస్కౌంట్ ప్రతిరోజూ ఇస్తామన్నారు. ఇది వారి మీద గౌరవంతో, సామాజిక బాధ్యతతో మాత్రమే ఇస్తున్నామన్నారు. అలాగే ఆర్‌జీ క్లీనిక్‌లో డా.వీరేంద్రకుమార్ సేవాభావంతో రూ.50 ఫీజుతో మాత్రమే ఓపీ సేవలందిస్తారన్నారు. ఆదోని మరియు పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలకు, మధ్యతరగతి వారికి అతి తక్కువ ధరకు మంచి ఆరోగ్యం, వైద్యం అందించడమే ఆర్‌జీ ల్యాబ్ లక్ష్యమని ఆర్‌జీ ల్యాబ్ అధినేత జి.కాశీంస్వామి పేర్కొన్నారు.

## అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం



**చాగలమర్రి, నవంబర్ 8, ప్రభాతవార్త:**

అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమనిటిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యాక్షులు ఎం.ఎస్.అన్సర్ తెలిపారు. శవుక్రవారం స్తానిక నాలుగవ ఎం.పి.టి.సి. టిడిపి ఇన్‌చార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాలతో చాగలమర్రి పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మురంగా చేపట్టామన్నారు. ప్రతి తెలుగుదేశం నాయకులు కార్యకర్త టిడిపి అభిమానులు తప్పన సరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు వన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలంసాగారి మౌలాలిఇ,ముల్లా గఫార్,విద్యా కమిటీ చైర్మన్ గౌస్ మోహిద్దీన్,హానీఫ్, వెంకటరెడ్డి, రాజేష్, మాష్పీర్ మునాఫ్, జెట్టి సురేష్,జెట్టి కుమార్,జెట్టిసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిసాగు పై శిక్షణా



**చాగలమర్రి,నవంబర్ 8,ప్రభాతవార్త:**

మండలంలోని చింతలచెరువు గ్రామంలో ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఉల్లి పంటసాగుపై శుక్రవారం రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఉల్లి పంటలో అధిక వర్షాల వలన ఆశించిఇన తెగుళ్ళు నివారణకు సలహాలుసూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉల్లిలో ఊదా మచ్చ తెగులు కాండపు కుళ్ళు తెగులు, తెగులు, తుప్పు తెగుళ్ళ నివారణకు యూజినాల్ మూడు గ్రాములు 1లీటర్ నీటికిఇ లేదా ప్రొఫీనెబ్ మరియు పైమ్యాగ్జానిల్ 0.5గ్రాములు,1 లీటర్ నీటికి లేదా క్లోరోథలోనిల్ 1.5.గ్రాములు,1 లీటర్ నీటికి లేదా మెటాలాక్సిల్ 2 గ్రాములు, 1లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మరియు 19.19.19.5 గ్రాములు మరియు ఫార్ములా 4.3గ్రాములు మరియు మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములు 1 లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సురేష్, డిఆర్‌పి ఉదయ్, విహెచ్ఏలు దేవేంద్ర, ఉమామహేశవ్వరీ, రైతులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**ఆదోనిలీగల్, నవంబర్08, ప్రభాతవార్త;**

యూటీఎఫ్ జిల్లా మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని యూటీఎఫ్ అధ్యక్షులు సునీల్‌రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎంలకు యూటీఎఫ్ పట్టణశాఖ ఆహ్వానం అందించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్ననరు. ఉపాధ్యాయుల పక్షాన నిలబడే ఏకైక సంఘం యూటీఎఫ్ మాత్రమేనని చెప్పారు. 9, 10వ తేదీల్లో గూడూరులో జరిగే యూటీఎఫ్ జిల్లా మహాసభలకు ఉపాధ్యాయులు ప్రతిఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవ సలహాదారులుగా గిరిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, ఇమ్రాన్, రంగన్న, సల్మాన్, సుధాకర్ పాల్గొన్నారు.

## నవంబరు 15న ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాను జయపద్రం చేయండి



**గోనెగండ్ల, నవంబరు, 8, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ప్రజా పోరు కార్యక్రమం ఈనెల 15వ తేదిన గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయపద్రం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు యండి ఆనంద్ బాబు పిలునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైఎస్సార్ సర్కిల్ నందు ప్రజా పోరు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా యండి ఆనంద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయినప్పటికి సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు.నిత్యవసర వస్తువులు ఆకాశానికి ఎగబాకుతున్నా పాలకులకు పట్టడం లేదన్నారు.దీనికి తోడు రూ. 6072 కోట్లు విద్యుత్ బారాన్ని ప్రజలపై వేసే ప్రతయ్నం ప్రభుత్వం చేస్తోందన్నారు.పలు సమస్యలపై 15వ తేదిన ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా పెద్ద సఖ్యంలో పాల్గొన్ని జయపద్రం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నబిరసూల్,మండల శాఖ కార్యదర్శి బి.కరుణాకర్,మండల నాయకులు దండు ఖాజా,గిరిరాజు,రామదాసు,నరసింహులు,జయన్న,చంద్ర,ముపిస్వామి,రంగస్వామి,సాధిక్,షేక్షవలి,బడేనా వలి,సుభాన్ తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

**బనగానపల్లె, నవంబర్8, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత ఆధ్వర్యంలో జంతుశాస్త్ర శాఖ మరియు రెడ్‌క్రాస్ సొసైటీ నంద్యాల సంయుక్తంగా కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి రక్తగ్రూపు నిర్ణారణ పరీక్షలు శుక్రవారం ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ జీవితంలో ప్రతిఒక్కరు తమ రక్తగ్రూపుల గురించి తెలుసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో ఇది చాలా లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.బాబునాథ్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇదివరకే రక్తదాన ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జంతుశాస్త్ర విభాగాధిపతి ఎస్.మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రక్తం ప్రాణధారమని, బ్లడ్ గ్రూపులుగా ప్రధానంగా నాలుగు అని ఏ,బి,ఓ,ఏబీ, పాజిటివ్, నెగటివ్ ఇలా ఎనిమిది రకాలు ఉన్నాయన్నారు. దాదాపుగా ఈ రక్తగ్రూపులే అందరికి ఉంటాయని ఎక్కడో చాలా అరుదుగా బాంబే బ్లడ్ గ్రూపు ఉంటుందని అయితే సాధారణంగా దొరికే బ్లడ్ గ్రూపులతోనే అధికంగా అవసరం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కౌసల్యదేవి, బడేసాహెబ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సైపుల్లా, అమీర్‌బాషా, జాహీర్ బాషా, నాగప్ప, ఖలీల్ ఉర్ రహిమాన్, పరమేశ్వరుడు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇక అంగన్వాడీ చిన్నారులకు ఆర్గానిక్ ఆకు కూరలు, కూరగాయలు

- 33 అంగన్వాడి కేంద్రాలకు మహార్థశ - పోషణ్ వాటికాస్ కంపొనెంట్ కింద రూ.10 వేలు





**నందికొట్కూరు,నవంబర్ 8, ప్రభాతవార్త:**
ఇక నుండి అంగన్వాడీ చిన్నారులకు ఆర్గానిక్ ఆకు కూరలు,కూరగాయాలు అంధించేందుకు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సొంత (ప్రభుత్వ)భవనం ఉన్న కేంద్రాల వద్దే ప్రయోగాత్మకంగా ఆకుకూరలు,కూరగాయలు సాగు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం సిద్దం చేస్తున్నది. ఇందులో భాగంగా పోషణ్ వాటికాస్ కంపొనెంట్ కింద రూ.10 వేలు ప్రభుత్వం అంధించనున్నట్లుగా నందికొట్కూరు ఐ.సి.డి.యస్.ప్రాజెక్టు కోటేశ్వరి తెలిపారు. నందికొట్కూరు ప్రాజెక్టు పరిధిలో మొదటగా 30 అంగన్వాడి కేంద్రాలను ఎంపిఇక చేసినట్లుగా ఆమె తెలిపారు. ఎంపిక అయిన కేంద్రాల వద్ద ఆకుకూరలు, మునగ, అలాగే బొప్పాయి,నిమ్మ, వంటి పలురకాల మొక్కలు పెంచడం జరుగుతుందన్నారు, కేంద్రం వద్ద సాగు చేసిన ఆకుకూరలు,కూరగాయలను అంగన్వాడి కేంద్రంలో వంటలకు వినియోగిస్తారని దీంతో ఎంతో ఉపయోగపడుతుందని, వీటి ద్వారా చిన్నారులలో అనీమియా,రక్తహీనత వంటి వ్యాధులను నివారించేందుకు ఇది దోహద పడుతుందన్నారు. అంతే కాక కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆర్.ఢభ్యూ.ఎస్.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వం అంధించే రూ.10 వేలను కేంద్రాల వద్ద మొక్కల పెంపకానికి, నల్లమట్టి, ఎర్రమట్టి, టబ్‌లు, కుండీలను కొనుగోలు చేసేందుకు ఈ మొత్తాన్ని వాడుకోవచ్చునని సిడిపిఓ తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం సక్రమంగా అమలు అయితే ఇకపై అంగన్వాడీ కేంద్రాలలోని నిర్వాహాకులు మార్కెట్ కూరగాయలు కొనాల్సిన అవసరం ఉండదన్నారు. నందికొట్కూరు మండలంలో 8 అంగన్వాడీ కేంద్రాలు, పగిడ్యాల మండలంలో4, మిడుతూరు మండలంలో 10,పాములపాడు మండలంలో 8 కేంద్రాలు ఎంపిక అయ్యాయని సిడిపిఓ తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంపై పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతు పోషణ్ వాటికల ఏర్పాటు వలన ఎంతో ఉపయోగం ఉంటుందని, చిన్నారులకు ఎలాంటి రసాయనిక ఎరువులేని కూరగాయలతో పౌష్టికాహారం అంధించగలమని వారు తెలిపారు.

## అనస్థీషియా వైద్యుల సంఘం అధ్యక్షునిగా డా.రవికృష్ణ

**నంద్యాల టెక్కె, నవంబర్ 8, ప్రభాతవార్తః**





నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం అధ్యక్షునిగా డా.గుర్రాల రవికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారతీయ అనస్థిషియా వైద్యులు జాతీయ సంఘానికి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘంలో భాగంగా అనస్థీషియా నంద్యాల వైద్యుల సంఘం నూతన కార్యవర్గాన్ని నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ లోని కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాలలో గత మూడు దశాబ్దాలకు పైగా అనస్థిషియా సేవలు అందిస్తున్న డా.జి రవికృష్ణను అధ్యక్షునిగా ఎన్నుకోగా కార్యదర్శిగా డా.కాతా మధుసూదన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధిగా డా.డి నాగరాజరెడ్డి, కోశాధికారిగా డా.టి నాగరాజుతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా డా.రవికృష్ణ, డా.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ శస్త్రచికిత్సల్లో అనస్థిషియా వైద్యుల పాత్ర చాల కీలకమని ఈరంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు పరిశోధనలు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి దోహదం చేశాయన్నారు. అంతే కాకుండా ఐసియూలలో అత్యవసర చికిత్స అందించడంలో అనస్థీషియా వైద్యులు ప్రధానపాత్ర వహిస్తున్నారని తెలిపారు. నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం తరుపున అన్నివర్గాల ప్రజలకు, విద్యార్థులకు, బేసిక్ లైఫ్ సపోర్టుపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పౌరునికి ఈశిక్షణ అవసరమని భవిష్యత్తులో ఏపీ రాష్ట్రశాఖ అనుమతి లభిస్తే 2026లో నంద్యాలలో రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## 11, 12 తేదీల్లో ఆపార్ ఆధార్ అప్‌డేట్



**గడివేముల, నవంబర్08, ప్రభాతవార్త;** గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆపార్ ఆధార్ అప్‌డేట్ ఈనెల 11, 12వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించబడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ శుక్రవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులు తమ ఆధార్‌కార్డులో పేరు, డేట్ ఆఫ్ బర్త్ తదితర వివరాలు మార్చుఓవాలన్నారు. 18 సంవత్సరాల్లోపు వయస్సు గల వారైతే జనన ధ్రువీకరణ పత్రం, 18 సంవత్సరాలు వయస్సు పైబడిన వారైతే పదో తరగతి మార్క్క కార్డుతో ఆధార్ వివరాలను మార్చుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంత్రాలయంలో బెల్టుషాపులు రద్దుచేయాలి

- టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్




**మంత్రాలయం, నవంబర్ 8,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఉన్న బెల్టు షాపులను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని టిడిపిమండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ అన్నారు.శుక్రవారం మంత్రాలయంలో బెల్టు షాపులను రద్దుచేయాలని కోరుతూ టిడిపి నాయకులు ధర్నా చేశారు.స్థానిక టిడిపి పార్టీ కార్యాలయ ం నుండి రాఘవేంద్ర సర్కిల్ వరకు ఈ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం చాలా దారుణమన్నారు.బహిరంగంగానే ప్రధాన రహదారులపై బ్లాక్ టికెట్‌లు అమ్ముతున్నట్లు బెల్టు షాపులతో మద్యం విక్రయించడం చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు.ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయిస్తుండడంతో ప్రయాణికులు,శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున ప్రభుత్వ అధికారులు,పోలీసులు స్పందించిమంత్రాలయంలో బెల్టు షాపులను రద్దుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లారెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, చిన్న భీమన్న,వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్

- జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి

**గడివేముల, నవంబర్08, ప్రభాతవార్త;**
విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) పి.జానర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శు క్రవారం ఆయన గడివేములలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయాన్నే ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకుని ప్రార్థనలో పాల్గొన్నారు. తర్వాత పదో తరగతి విద్యార్థినీలతో మాట్లాడారు. విద్య అనేది వ్యక్తి జీవితంలో అతి ముఖ్యమైన అంశమని, విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్ సిద్ధిస్తుందన్నారు. అందరూ కష్టపడి బాగా చదవాలన్నారు. చదివిన పాఠశాలకు, చదివించిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు చదువు చెప్పే విషయంలో విద్యార్థుల సామర్థ్యానికి తగ్గ బోధన చేయాలన్నారు. ప్రతి స్థాయిలో సామర్థ్యాన్ని పెంచేలాగా ఉండాలన్నారు. విద్యార్థులకు బోధన అర్థమయ్యేరీతిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ రుబీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## చరిత్ర కలిగిన స్కౌట్స్,గైడ్స్ వారసత్వాన్ని విద్యార్థులు అలవరుచుకోవాలి..

:-ఏపి మోడల్ స్కూల్‌లో 75వ జాతీయ స్కౌట్, గైడ్స్ ఉత్సవాలు..
:-వందలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ..






**కోసిగి, నవంబరు 8, ప్రభాతవార్త :** సేవాభావన ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, ముఖ్యంగా ఘన చరిత్ర కలిగిన స్కౌట్, గైడ్స్ వారసత్వాన్ని భావి తరాల వరకు కొనసాగించాలనిమండల విద్యాధికారిణి-2 శోభారాణి పిలుపు నిచ్చారు..శుక్రవారం కోసిగిలోని ఏపి మోడల్‌స్కూల్‌లో 75వ జాతీయ స్కౌట్, గైడ్స్ ఫౌండేషన్ డే డైమండ్ జూబ్లీ ఉత్సవాలను పాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారిణిశోభారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా వందలాది విద్యార్థిని విద్యార్థులతో గ్రామంలో పురవీదుల గుండా భారీ ర్యాలీనినిర్వహించి పలు అంశాలపై ప్రదర్శనలు, విన్యాసాలు చేసారు..స్కౌట్,గైడ్స్‌కు సంబందించి దేశ భద్రతపై విశదపరిచారు.. అనంతరం పాఠశాలలోజరిగిన సాంస్కృతిక కార్యాక్రమాలు జరిగాయి.. ఈ సందర్భంగా హాజరైన విద్యాధికారిణి శోభారాణి ప్రసంగిస్తూ విద్యార్థులలో నైతికవిలువలు పెంపొందించడంలో స్కౌట్, గైడ్ కోర్సులు ముందుంటాయని వీటి ద్వారా మానసిక ద్రుఢత్వం పెరుగుతుందన్నారు..ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులను చక్కటి నడవడిక చిన్నప్పటి నుంచే సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో భారత్ స్కౌట్స్, గైడ్స్ ముందుందన్నారు..ప్రతి సంవత్సరం నవంబరు 7, 8 తేదీలలో ఈలాంటి కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలాచేయడంలో ఈ మోడల్ పాఠశాల ముందు నిలవడం ఆనందదాయకమన్నారు..ముఖ్యంగా చిన్న వయసు నుండే జాతీయ భావాలు,సేవాదృక్పదం పెంపొందించే భారత్ స్కౌట్స్, గైడ్స్‌లో ప్రతి విద్యార్థి తప్పక భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నారాయణ, వైస్‌ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, స్కౌట్ మాస్టర్ సుందర్ కుమార్, రాజేశ్వరి, మధుబాబు, సిఆర్‌పి ఉసేన్, తదితరులు పాల్గొన్నారు..

## రియల్‌ఎస్టేట్ వ్యాపారుల నుంచి దోభిఘాట్ స్థలాన్ని కాపాడండి

: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డాకు విన్నవించిన రజకులు



**ఆత్మకూరు, నవంబర్08, ప్రభాతవార్త:**
పట్టణంలో రజక వృత్తిదారులకు దోభి కార్మికులకు బట్టలు శుభ్రం చేసుకునేందుకు కేటాయించిన దోభిఘాట్ స్థలాన్ని కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమించుకోని రజకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ చందవారి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు శీలం రామకృష్ణలు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నాయకత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమించుకున్న దోభిఘాట్ స్థలాన్ని కాపాడుకునే విదంగా అందరం ఏకమవుతామని తెలిపారు. నందికుంట రస్తాలో ఉన్న దోభిఘాట్‌పైన దాదాపు 100కుటుంబాలకు పైగా రజక కుటుంబాలు ఆదారపడి జీవిస్తున్నారని తెలిపారు. పుట్టగొడుగుల పుట్టుకుస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆ స్థలాలను అక్రమించుకోని రజకులను రోడ్డున పడే వేసే విదంగా రియల్‌ఎస్టేట్ మాఫియా కొనసాగుతుందని అన్నారు. వెంటనే ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి స్పందించి స్థానిక తహశీల్దార్ రత్నరాధికకు ఫోన్‌లో మాట్లాడి రజకుల దోభిఘాట్ అక్రమణలు గురికాకుండా చూడాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఎంఎల్‌ఏకు రజకుల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివుడు, వెంకటస్వామి (బంగారు), శివ, నాగార్జున, బాలుడు, తదితరులు పాల్గోన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ రాకతో డిఎస్సీ వాయుదా

: ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి బట్టు అంకన్న



**ఆత్మకూరు,నవంబర్08,ప్రభాతవార్త:** ఈనెల 10వతేదిన జరగాల్సిన డిఎస్సీ ఉచిత శిక్షణ స్క్రీనింగ్ టెస్టు ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ రాకతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్ష వాయుదా వేయడం జరిగిందని ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి బట్టు అంకన్న శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డిఎస్సీ 2024 స్క్రీనింగ్ టెస్టు వాయుదా వేయడం జరిగిందని అన్నారు. తదుపరి తేదీలు త్వరలోనే వెల్లడిస్తామని మీడియా ద్వారా తెలియజేశారు.

## ఓటు హక్కుపై అవగాహన

**చాగలమర్రి,నవంబర్ 8,ప్రభాతవార్త:**
వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అబ్దుల్ సత్తార్, స్వీప్ నాన్ టెక్నికల్ అధికారి హుసేన్‌బాబు విద్యార్థులకు సూచించారు. స్టిమేటిక్ ఓటరు ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ షాబుద్దీన్ అధ్యక్షతన విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 18 ఏళ్ళు నిండిన వారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘురామ్, కార్యదర్శి పుల్లారెడ్డి, ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ మహేశ్వరయ్య,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవ వేడుకలు



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 8, ప్రభాతవార్తః**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అంతర్జాతీయ రేడియాలజి దినోత ్సవ వేడుకలు పురష్కరించుకొని వైద్యులు మరియు వైద్యసిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆసుపత్రిలో ఒకప్పుడు ఎక్సరే మరియు స్కానింగ్ కోసం మరుసటిరోజు రిపోర్టులు వచ్చేవి అలాంటి పరిస్థితికి ఇప్పుడు స్వస్థిపలికారు. అంతరం పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా ఎక్సరే మరియు స్కానింగ్ తీసిన వన్ అవర్‌లో ఫిలిమ్స్ మరియు రిపోర్ట్సు అందజేస్తున్నాం దీని ద్వారా పేషెంట్లకు త్వరగా ట్రీట్‌మెంటు అందుతుందన్నారు. రేడియాలజి విభాగానికి అత్యాధునిక టెక్నాలజీ గల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. రేడియాలజి విభాగానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా వారికి చేయడానికి సిద్దమేని తెలిపారు. రేడియాలజి సిబ్బంది మరింత కష్టపడి ఆసుపత్రికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, రేడియాలజి హెచ్ఓడి డా.రాధా రాణి, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, రేడియాలజి విభాగపు వైద్యులు డా.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులలో ఓటర్‌గా నమోదు చేసుకోండి

**నందికొట్కూరు,నవంబర్ 8,ప్రభాతవార్త:** ఈ నెల 9,10, 24 వ తేదీలలో పోలింగ్ బూతుల వద్ద ఓటు హక్కు లేని వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తహాసిల్దార్ బి.శ్రీనువాసులు ఓ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం వారు,చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ మరియు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నంద్యాల వారు స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా 2024 వ సంవత్సరంలో స్పెషల్ కాంపెయిన్ డేస్‌ను పోలింగ్ బూతుల నందు బూతుస్థాయి అధికారులు ఓటరు నమోదు చేసుకొనుటకు సిద్దంగా ఉంటారని దీనిని కొత్త ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహాసిల్దార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు అ ందుబాటులో ఉంటారని నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినయోగించుకొని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని, గతంలోనే ఓటరుగా నమోదు అయి ఉంటే అందులో ఏమైన మార్పులు చేర్పులు చిరునామా మార్పులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## కల్వటాల గ్రామంలో స్మార్ట్ టాయిలెట్స్ కు భూమిపూజ చేసిన రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు



**కొలిమిగుండ్ల, నవంబర్8, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామంలో స్మార్ట్ టాయిలెట్ నిర్మాణం కొరకు రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు, ప్రెసిడెంట్ రామరాజుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో టాయిలెట్లులేక మహిళలు ఇబ్బందులు పడుతుంటారని ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని రామ్‌కో సిమెంట్ పరిశ్రమ గ్రామాల్లో స్మార్ట్ టాయిలెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో ఒక్కొక్క గ్రామానికి 25 స్మార్ట్ టాయిలెట్లను గ్రామాలయ స్వచ్ఛసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తామన్నారు. ఒక స్మార్ట్ టాయిలెట్ నిర్మాణానికి రూ.40వేలు ఖర్చు అవుతుందని తెలిపారు. అనంతరం ప్రెసిడెంట్ రామరాజు మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు. స్మార్ట్ టాయిలెట్ నిర్మాణం కొరకు గ్రామాల ప్రజలు సహకరించాలని అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రవికుమార్, కల్వటాల గ్రామ సర్పంచ్ కామిని సుమలత, కామిని కృష్ణరంగారెడ్డి, కామిని భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వీఆర్వో భరత్‌కుమార్ రెడ్డి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి లీగల్‌సెల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 8, ప్రభాతవార్తః**
తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు టిడిపి లీగల్‌సెల్ అధ్వర్యంలో లాయర్స్‌క్లబ్ నందు ఐటిడిపి నియోజకవర్గ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఇందులో భాగంగా న్యాయ వాదులు తెలుగుదేశం పార్టీ యొక్క సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా తీసుకున్నారు. కేవలం రూ.100లకే ఐదు లక్షల ప్రమాద భీమా దీని వల్ల అందుతుందని ప్రతి యొక్క న్యాయవాది వినియోగించుకోవాలని లీగల్‌సెల్ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసెట్టి శ్రీనివాసులు, లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షులు జగదీష్, ఐటిడిపి జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్ లీగల్‌సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్‌భట్, చంద్రశేఖర్,మాజీ బార్ కౌన్సిల్ ప్రసిడెంట్ మోహన్‌బాబు, మురళీమోహన్, ఐటిడిపి కర్నూలు నియోజకవర్గ అధ్యక్షులు అఖీల్, లీగల్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్‌సింగ్, లీగల్‌సెల్ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం

- ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి



**పాములపాడు, నవంబర్ 8, ప్రభాతవార్తః** ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి అన్నారు. శుక్రవారం ఆయుర్వేద వైద్యశాల నందు దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పురాతనమైన వైద్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో శస్త్రచికిత్స అవసరం లేని వ్యాధులన్నింటిని నయం చేయవచ్చని తెలిపారు. పాములపాడు ఆయుర్వేద వైద్యశాలకు ఇతర ప్రాంతాల నుంచి కూడ రోగులు వస్తున్నారని ప్రజల్లో ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచాలని సూచించారు. ఆయుర్వేదం నందు ఆహార, విహార, పత్య, యోగ విధానంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ ్చని పేర్కొన్నారు. కండరాల నొప్పులకు అయిల్ అందుబాటులో ఉందని వివరించారు. ఆయుర్వేద వైద్యశాలను ప్రభుత్వ నిధులతో ఆధునికరించి మందులను కూడ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని చెప్పారు. ఈకార్యక్రమంలో వైద్యశాల కాంపౌండర్ మహబూబ్ బాష, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ




**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 8, ప్రభాతవార్తః**
నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో శుక్రవారం కరూ ్నలు, నంద్యాల జిల్లాల తైక్వాండో అసోసియేషన్ వారి ఆద్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ ఫెస్టివల్ టెస్టును నిర్వహించారు. జిల్లా నుండి వివిధ పాఠశాలలు పోటీలో పాల్గొనగా అందులో కేశవరెడ్డి విద్యార్థులు తమ ప్రతిభను చాటి బ్లాక్ బెల్ట్, ఎల్లో బెల్ట్, బ్లూబెల్ట్, గ్రీన్ బెల్ట్‌లను సాధించారు. ఈసందర్భంగా తైక్వాండో క్యాంపును సందర్శించిన కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపకుడు ఎన్ కేశవరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో వ్యక్తిపరమైన హింసాత్మక దాడులు జరుగుతున్న ఈసమయంలో ఆత్మరక్షణకై తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరులను రక్షించేందుకు ఇలాంటి ఇలాంటి తైకా ్వండో విద్య ఈనాడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు తమను తాము రక్షించుకోవడానికి తైక్వాండో, కరాటే, కంప్యూటర్ లాంటి విద్యలు క్రమం తప్పకుండా సాధన చేయాలన్నారు. ఈసందర్భంగా తైకా ండో సంఘం నాయకులు సుందర్రాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన పథకం సద్వినియోగం చేసుకోండి

: ఆత్మకూరు యూనియన్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీన్‌కుమార్
: 18 నుంచి 50 సంవత్సరాలు దాటిన వారికి జీవనజ్యోతి భీమా
: 18 నుంచి 70 సంవత్సరాలు వయస్సు ఉన్న వారికి ప్రధానమంత్రి భీమా
: ప్రతి ఖాతాదారుడు తప్పని సరిగ్గా ఇన్సురేన్సు చేసుకోండి



**ఆత్మకూరు,నవంబర్08,ప్రభాతవార్త:**
ప్రభుత్వ రంగ బ్యాంకులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న భీమా పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకునే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆత్మకూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో జనసురక్ష... శాచురేషన్... అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ 18నుంచి 50 సంవత్సరాలోపు ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం ద్వారా రూ.436లు ఇన్సురేన్సు ప్రీమీయం చెల్లించాలని వివరించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ద్వారా రూ.20లు ప్రీమీయం చెల్లించి ఇన్సురేన్సు 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ పథకానికి అర్హులు అవుతారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అన్ని విదాలుగా ఉపయోగపడే విదంగా ఉండే భీమా పథకాలను అందించడం హర్షించదగ విషయమని గుర్తు చేశారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ద్వారా ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2లక్షలు మరణించిన వ్యక్తి నామినికి రావడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక స్థోమత అక్షరాస్యత లేని ఎంతో మంది పేద కుటుంబాలకు ఈ భీమా పథకాలు వర్తింప చేసుకునే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్లు శంకరయ్య, విజయరాజులు కార్యక్రమానికి ఏర్పాటు చేయడంపై అభినందించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఇన్సురేన్సు చేయించుకోని సంవత్సరానికి ఒక్కసారి రెన్యువల్ చేసుకునే విదంగా బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో కురుకుంద విఓఏ తిమ్మదాసు, సుబాసిని, బిజునెస్ కరస్పాండెంట్ జహరాబి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గోన్నారు.

# మాతృమరణాలపై.. సమీక్ష సమావేశం

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 8, ప్రభాతవార్తః**



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో మాతృమరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్య క్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సెప్టెంబర్‌లో నెలలో సంభవించిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వ హించినా క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఆశా, ఆరోగ్యకార్యకర్త, మరియు వైద్యాధికారులు గర్భవతులలో తొందరగా ప్రమాదకర చిహ్నాలను గుర్తించి వారికి సరైన సమయంలో వైద్యసేవలు అందించినట్లయితే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించారు. ప్రతినెల 9వ తేది జరుగు ప్రధానమంత్రి మాతృవందన యోజన అనే కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించాలని ఈకార్యక్రమంలో గర్భవతులకు అన్ని చెకప్‌లు చేసి మాతా శిశు సంరక్షణ కార్డుల నందు గుర్తించి వారికి అవసరమైన వైద్యాన్ని అందించాలని ఒకవేళ ఆ గర్భవతులను హై రిస్క్‌గా గుర్తించినట్లయితే ఆశా, ఆరోగ్యకార్యకర్త పర్యవేక్షకులతో ట్రాక్ చేసి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందించినట్లయితే మాత శిశు మరణాలను తగ్గించవచ్చని గర్భవతుల కుటుంబ సభ్యులుకూడ గర్భవతుల చికిత్సపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ అదేశించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కర్నూలు గైనకాలజి హెచ్‌ఓడి డా.సావిత్రి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమర్నాద్, డా.వెంకటనారాయణ, డా.సుగుణ శ్రీ, డా.సుధీర్‌కుమార్, డా.వై శ్రీధర్, కల్లూరు ప్రాథమిక కేంద్రం వైద్యులు డా.శైలేష్‌కుమార్, కోడుమూరు కో-లోకేటెడ్ మదన్ శేఖర్, డిపిఎన్‌హెచ్‌ఓ ఇందిరా, ఎస్ఓ హేమసుందరం, డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం



**క్రిష్ణగిరి,నవంబర్8,ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి.మూలవిరాట్ విగ్రహా ప్రతిష్ట వేడుకలకు కందిమల్లయ్య మఠం ఎనిమిదో తరం పీఠాధిపతి వీరం బొట్లయ్యస్వామి, లలితాపీఠవ పీఠాధిపతి మేడ సుబ్రహ్మణ్యస్వామి,వెల్దుర్తి అభయాంజనేయస్వామి పీఠాధిపతి రామాంజనేయులు,గాయత్రి ట్రస్టు సభ్యులు డాక్టర్.రఘునాథరెడ్డి,అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభయాంజనేయస్వావిని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ అంజి, ట్రస్టు సభ్యులు,సంగాల మోహనాచారి,జంగం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**- వైభవంగా వాల్మీకి విగ్రహా ప్రతిష్ట..శాంతి హోమం పూజలు**
చిట్యాల గ్రామంలో శుక్రవారం వాల్మీకి విగ్రహా ప్రతిష్ట,శాంతి హోమం పూజలు వేదపండితుల మంత్రాలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాజేశ్వరిగౌడ్,గ్రామపెద్దలు తులసినాథ్‌గౌడ్,ఉలవబొజ్జులు,లక్కసాగరం రాముడు,నక్కమద్దిలేటి ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తానా సేవలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి : యంపి

**: అబాగ్యులకు కొండంత అండా**
**సియం సహాయ నిది**

**నంద్యాల,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి**



తానా సేవలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేయాలని (తానా) అద్యక్షులు శింగవరమునిరంజన్‌ను యంపి బైరెడ్డి శబరి కోరారు అళ్లగడ్డ నియోజక వర్గంలోని శిరువెల్ల మండల గుంప్రమాన్‌దిన్నె మజారా రాజానగరము గ్రామంలో తానా సంఘం అద్యక్షులు శృంగవరము నిరంజన్ అద్వర్యంలో పలే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో బాగంగా శుక్రవారము నిర్వహించిన కార్యక్రమంలో యంపి బైరెడ్డి శబరిఒ పాల్గొన్నారు. ఈసందర్బముగా యంపి మాట్లాడుతూ యన అర్ఐల సేవలు వెనుకబడ్డ ప్రాంతాల అబివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. మారుమూల గ్రామం రాజానగరంలో జన్మించి అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం అద్యక్షులుగా కొనసాగుతున్న శృంగవరము నిరంజన్ దన్యుడని అయన అద్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా తానా సేవా కార్యక్రమాలు విస్తరించాలని అందుకు యంపిగా తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని అమె హామీ ఇచ్చారు,. తానా అద్యక్షులు నిరంజన్ సభకారముతో రాజనాగరము జిల్లా పరిషత ఉన్నత పాఠశాల 100మంది విద్యార్థినీలకు ఉచితముగా సైకిల్లు 50మంది గ్రామమహిళలకు ఉపాద కోసం కుట్టుమిషన్లు పంఇపనీ చేయడము చాలా అబినందనీయమన్నారు. ఈ తానా సేవలు ఇంకా విస్తరించి నందా ్యల జిల్లాలో పేదరిక నిర్మేలనకు పాటు పడాలని యంపి కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రవరము మండలం యరుగుదిన్నె గ్రామానికి చెందిన బాదితుడుకంచర్ల కృష్ణచైతన్యకు ముఖ ్యమంత్రి సహాయనిది చెక్కు రూ 228700 అందించారు. అబాగ్యులకు ముఖ్యమంత్రి సమాయనిది కొండంత అండని యంపి అన్నారు.తానా అద్యక్షులు శృంగవరం నిరంజన్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శిరువ్లె మాజీ యంపిపి శ్రీకాంత్‌రెడ్డి మాజీ విఅర్వఓ మోహన్‌రెడ్డి నంద్యాల టిడిపి నాయకులు నరహరివిశ్వనాదరెడ్డి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశమా సాధారణ సమావేశమా



**సిబెళగల్, నవంబర్8, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాధారణ సమావేశం అనిపించేలా ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల పరిధిలో జరిగిన అభివృద్ధి గురించి, చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకు ప్రతి మూడు నెలలకొకసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సర్వసభ ్య సమావేశం నిర్వస్తుంటారు. అయితే శుక్రవారం నిర్వహించిన సర్వసభ ్య సమావేశంలో కనీసం అధికారులు బ్యానర్ కూడా ఏర్పాటు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇది సర్వసభ్య సమావేశమా లేకపోతే సాధారణ సమావేశమా అనేలా అధికారులా తీరు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ ్య క్షతన ఎంపిడివో రాణెమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి సమావేశంలో చరి ్చంచారు. మండల నుండి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోకుండా మండలంలోని ఉపాధి కూలీలకు రోజుకు 1800 మందికి పనులు కల్పిస్తున్నట్లు ఎంపిడివో సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు చొరవ చూపించి సహకరించాలని ఎంపిడివో రాణెమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, నవంబర్8, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు కార్తీక శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు ఆలయ అర్చకులు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పల్లకి మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర వ్రహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక రవాణాలో నిబంధనలు పాటించాల్సిందే

**- సీఐ గంగాధర్**

**గోనెగండ్ల, నవంబరు,8,ప్రభాతవార్త**



ఇసుక తవ్వకం,రవాణాలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ గంగాధర్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక సామాన్య ప్రజలకు అందేలా పలు రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ మేరకు మండలంలోని నదీ పరివాహక పాంత్ర,గ్రామీణ ప్రజలకు పలు సూచనలు చేశారు.జేసీబీలతో ఇసుక తోడినా,ఎక్కడైనా అక్రమంగా నిల్వ చేసినా,అధిక ధరలకు విక్రయించిన,ఇతర రాష్ట్రాలకు తరలించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పరిసరాల్లోని వాగులు,వంకల్లో ఇసుకను సోంత అవసరాల నిమిత్తం మనుషులతో తొడించి తీసుకువెళ్లవచ్చు అన్నారు.గ్రామ సచివాలయం దగ్గర లేదా ఆన్‌లైన్‌ల్లో ద్వారా రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాతే మాన్యువల్లా ఇసుక తీసుకొని వెళ్లాలి.ఆన్‌లైన్‌లో చూపిన ఇసుక రీచ్ వద్ద నుంచి ఇసుక తీసుకువెళ్లవచ్చు. కానీ దీనికి సంబందించిన పత్రాలు దగ్గర ఉండాలి.తోలిన ఇసుకను అవసరం ఉన్న వ్యక్తి ఇంటి వద్ద మాత్రమే డంప్ చేయాలని అన్నారు.తరచూ ఇసుక తరలించే బాడుగ ట్రాక్టర్ల యజమానులు తమ వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చుకోవాలి.ఉచిత ఇసుక తరలించే వాహనం అనే బ్యానర్ ఉండాలి.ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే వారి వివరాలను పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని సీఐ కోరారు.ఉచిత మాటున ఇసుక తీసుకొని వచ్చి ఎక్కువ రేటుకు అమ్మడం చేసిన చర్యలు తప్పవు అన్నారు.అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లను పంపవద్దు అని ట్రాక్టర్ యజమానులకు హెచ్చరించారు.

# ప్రతి వాహనదారుడు రికార్డులు కలిగి ఉండాలి

**- ట్రాఫిక్ నియమాలను పాటించకుంటే చర్యలు తప్పవు**
**- ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు**



**ఆదోనిటౌన్, నవంబర్08, ప్రభాతవార్త;**
ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులను కలిగి ఉండాలని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం వాహనాల తనిఖీని పట్టణంలోని మేదర్ వీధి వద్దనున్న న్యూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద చేపట్టారు. రోడ్డుకు మరమ్మతులు చేపడుతుండడంతో ట్రాఫిక్ జామ్ గాకుండా వాహనాలను మళ్లించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ మోటార్ సైకిళ్లపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్నారు. కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టును ధరించాలన్నారు. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు నెమ్మదిగా వెళ్లాలన్నారు. అతివేగంగా వాహనాలను నడపరాదన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# సొంతప్రయోజనాల కోసం టిడిపి నాయకులపై అబాండాలు వేయడం సరికాదు



**ఆళ్లగడ్డ, నవంబర్ 8, ప్రభాతవార్తః**
లైసెన్సులు లేకుండా షాపులు నడుపుతుంటే అధికారులు షాపులను మూయించారని తమ సొంత ప్రయోజనాల కోసం ముస్లీం మైనార్టీలమని చెప్పుకుంటూ టిడిపి నేతలపై అబాండాలు వేయడం సరికాదని మాజీ జడ్పీటిసి శుద్దపల్లె చాంద్‌బాష టిడిపి నాయకులు కుందూరు హర్షవర్తన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ హుశేన్‌బాషా, ముబారక్ చికెన్ సెంటర్ యజమాని షరీఫ్‌లు అన్నారు.శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన హర్షవర్థన్‌రెడ్డి తమను బెదిరించి చికెన్‌షాపులను మూయించి రౌడీయిజం చేస్తున్నారని టిడిపి నేతపై ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ముస్లీం అనే ముసుగులో ముస్లీం మైనార్టీల కమిటీలను అడ్డం పెట్టుకొని వారు చేస్తున్న ఆరాచకాలను కప్పిపెట్టుకొని టిడిపి నేతపై నిందలు వేయడం సరికాదన్నారు. గత వైసీపీ పాలనలో ఐదు సంవత ్సరాలు మిగిలిన ప్రాంతాల్లో కంటే ఆళ్లగడ్డలో ఎక్కువ చికెన్ షాపుల్లో వారు వసూలు చేయడం జరిగిందన్నారు. ఎఎన్ఆర్ బాషా, బీరువాల బాషాలు పొలిటికల్‌గా వైసీపీలో కొనసాగుతూ టిడిపి కండువా వేసుకున్నామని చెప్పుకుంటూ తెలుగుదేశం పార్టీపై నాయకత్వంపై బురదజల్లుతున్నారన్నారు. వారి మోసాలు కబ్జాలు చనిపోయిన కోళ్ళను హోటల్స్‌కు వేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్08,ప్రభాతవార్త**
లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం,హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

# ప్రజలందరికి అందుబాటులో ఉండేందుకే.. గృహప్రవేశం

**నంద్యాల, నవంబరు 8,**
**ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల పారల్మఎంటు ప్రజలందరికి అందుబాటులో ఉండేందుకే నంద్యాల జిల్లా కేంద్రములో ఇల్లు అఫీసు ప్రారింబించామని యంపి బైరెడ్డిశబరి చెప్పారు. జిల్లా కేంద్రములోని బొమ్మల సత్రము సాదాసీదాగా ఇల్లు కార్యాలయాన్ని అమె శుక్రవారము ప్రారంబించారు. అర్చకులచే ప్రత్యేక పూజూలు చేసి ఇంట్లో పాలు పొంగించి గోవుకు పూజలు చేసి ఇంట్లో గోవును కలియ తిప్పి గృహప్రవేషము చేశారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ జిల్లా కేంద్రము పార్లమెంటు కేంద్రము అయిన నంద్యాల పట్టణంలోని ఇల్లు అఫీసు తీసుకుని జిల్లా ప్రూజలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరహరి విశ్వనాదరెడ్డి, డాక్టరు కాకారవా చిన్నవెంకటస్వామి, వీరసింహారెడ్డి గోరుకల్లు ఎరుకలయ్యా, మద్దూరు గ్రామ సర్పంచు జి.ప్రదీప్‌రెడ్డి గణపం పుల్లారెడ్డి కోడూరు సంజీవరెడ్డి బొమ్మరెడ్డి డాక్టరు యం.రామిరెడ్డి , అజయ్ గోపాల్‌యాదవ్ పుసులూరు రాజీ సర్పంచు సతీష్‌కుమారు కానాల గురునాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఉర్ధూ భాష దినోత్సవం

**బనగానపల్లె, నవంబర్8,**
**ప్రభాతవార్త:**




పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ ఉర్ధూ భాష దినోత్సవం ఉర్ధూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత మాట్లాడుతూ ఉర్ధూ భాష తీయనైన భాష అని, ఎంతో మంది ఉర్ధూ కవులు, పండితులు ఉర్ధూ భాషను ముందుకు తీసుకునిపోతున్నారని తెలిపారు. ఉర్ధూ శాఖాధిపతి కౌసల్యాదేవి మాట్లాడుతూ అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జన్మదినాన్ని ఉర్ధూ భాష దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఉర్ధూ సాహిత్యంలో గాలిబ్ లాంటి ఎంతో మంది కవులు ఉన్నారన్నారు. ఇక్బాల్ గారి సారే జహాసే అచ్చా అనే జాతీయ గేయం ద్వారా దేశభక్తిని కొనియాడారని తెలియజేశారు. బనగానపల్లెలో ఎంత మంది ఉర్దూ తెలిసిన వారు ఉన్నారని ఆమె తెలిపారు. ఉర్దూ భాషను ముందుకు తీసుకునిపోయే తరం విద్యార్థుల దేనని తెలియజేశారు. ఉర్దూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబునాథ్, సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహమ్మద్ గౌస్, బడేసాహెబ్, కౌసల్యదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.